



# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190





ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :142 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ శుక్రవారం- 18 - సెప్టెంబర్ - 2026

## తిరుమల చేరుకున్న ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. రేపు శ్రీవారి దర్శనం



తిరుమల పర్యటనకు విచ్చేసిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్

రేపు ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్న గవర్నర్

తిరుమలలో గవర్నర్‌కు స్వాగతం పలికిన టీటీడీ చైర్మన్, ఈవో

రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ గురువారం తిరుమల చేరుకున్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేసిన ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గవర్నర్ శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, గురువారం సాయంత్రం తిరుమలలోని శ్రీభాగ్య విశ్రాంతి భవనానికి చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎం. రవిచంద్ర, సీవీఎస్వో మురళీకృష్ణ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతించారు. మిగతా..2లో

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్



తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి

రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు

ఎంఐఎంకు అనుకూలంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శ

హైదరాబాద్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. మిగతా..2లో

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు



- బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్
- ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు
- నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్: భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..
# రంగంలోకి రెవెన్యూ అధికారులు

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక



హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. మిగతా..2లో

## కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

### తీవ్రంగా స్పందించిన కేటీఆర్



- కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం
- మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం
- పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

## ట్రంప్ తనయులకు సంబంధించిన
# కంపెనీతో పాక్ డీల్..

- యూఎస్‌కు చెందని డ్రోన్ తయారీ సంస్థ పవర్‌అజ్‌తో డ్రోన్ సరఫరా కోసం పాక్ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- బుధవారం సంస్థ సహ వ్యవస్థాపకుడు బ్రెట్ వెలికోవిచ్ అంతర్జాతీయ మీడియాతో ఈ విషయాన్ని పంచుకున్నారు.



ఢిల్లీ : యూఎస్‌కు చెందని డ్రోన్ తయారీ సంస్థ పవర్‌అజ్‌తో డ్రోన్ సరఫరా కోసం పాక్ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సంస్థ సహ వ్యవస్థాపకుడు బ్రెట్ వెలికోవిచ్ తాజాగా అంతర్జాతీయ మీడియాతో ఈ విషయాన్ని పంచుకున్నారు. బుధవారం ఆయన పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనయులు ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్‌లకు వాటాలున్న ఆరియస్ గ్రీన్‌వే హోల్డింగ్స్ అనే సంస్థలో పవర్‌అజ్ త్వరలో విలీనం కానున్న నేపథ్యంలో ఈ డీల్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే, ఎన్ని డ్రోన్స్‌ను సరఫరా చేస్తారు? డీల్ విలువ ఎంత? అనే వివరాలను మాత్రం వెలికోవిచ్ వెల్లడించలేదు. పాక్‌తో కలిసి సంయుక్తంగా ఓ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయడం తమ దీర్ఘకాలిక లక్ష్యమని వెలికోవిచ్ తెలిపారు.

## ఐసీసీ డిప్యూటీ చైర్మన్‌గా తవెంగ్వా ముకులాని.. చరిత్రలో తొలిసారిగా జింబాబ్వేకు అవకాశం



- అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌లో కీలక మార్పు
- ఐసీసీ కొత్త డిప్యూటీ చైర్మన్‌గా టవెంగ్వా ముకులానీ నియామకం
- ఈ పదవి చేపట్టిన తొలి జింబాబ్వే వ్యక్తిగా రికార్డు
- 2027 ప్రపంచకప్ నేపథ్యంలో ఈ నియామకానికి ప్రాధాన్యత

## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్
## ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు

- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారిందన్న ప్రధాని
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయన్న మోదీ



ఢిల్లీ : సెమీకండక్టర్ రంగంలో భారత్ శరవేగంగా ముందుకు వెళ్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచ చిప్ తయారీకి కొత్త, నమ్మకమైన కేంద్రాల అవసరం పెరుగుతున్న సమయంలో భారత్ గ్లోబల్ హబ్ గా సిద్ధమవుతోందని చెప్పారు. దేశంలో సెమీకండక్టర్ వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని, దీంతో ఆవిష్కరణలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఢిల్లీలో గురువారం ప్రారంభమైన సెమీకాన్ ఇండియా 2026 ఐదో ఎడిషన్‌లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

### చిప్ తయారీకి భారత్

సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ దేశాలు కొత్త, విశ్వసనీయ ప్రాంతాలను వెతుకుతున్నాయని మోదీ చెప్పారు. భారత్ కూడా చిప్ తయారీకి ప్రాధాన్య కేంద్రంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. తయారీదారులు విజయవంతం కావడానికి అవసరమైన విధానాలు, నిబంధనలు, మౌలిక సదుపాయాలపై

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు



- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య

అమరావతి : ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత,

## టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ
# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



- మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు.
- వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.
- వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు.
- వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

అమరావతి : నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసివాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్ ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని మిగతా..2లో

## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం

### కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం



- రాష్ట్రంలో కరవు పరిస్థితులపై జగన్ ఆందోళన
- ఈ ఖరీఫ్‌లో సాగు 56.4 లక్షల ఎకరాలకే పరిమితమయిందన్న జగన్
- రైతులను నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న కరవు, వర్షాభావ పరిస్థితులపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రీజనల్ కో-ఆర్డినేటర్లు, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..
## రంగంలోకి రెవెన్యూ అధికారులు

కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు.. పర్యావరణహిత వేడుకలపై ప్రశంసలు

కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్‌గా తవెంగ్వా ముకులాని.. చరిత్రలో తొలిసారిగా జింబాబ్వేకు అవకాశం

ఢిల్లీ : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కొత్త డిప్యూటీ ఛైర్మన్‌గా జింబాబ్వేకు చెందిన తవెంగ్వా ముకులాని నియమి తులయ్యారు. ఐసీసీ బోర్డు డైరెక్టర్లు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న ఇమ్రాన్ ఖ్వాజా స్థానంలో ముకులానీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఈ పదవిలో 2027 నవంబర్ వరకు కొనసాగుతారు. ఈ నియామకంతో ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ పదవిని అలంకరించిన తొలి జింబాబ్వే వ్యక్తిగా ముకులాని చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ముకులాని జింబాబ్వే క్రికెట్ బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఐసీసీలో జింబాబ్వే ప్రతినిధిగా ఉండటంతో పాటు, ఫైనాన్స్ అండ్ కమర్షియల్ అఫైర్స్ నామినేషన్స్ కమిటీలలో సభ్యుడిగా, హెచ్ఆర్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీకి హెడ్ గానూ పనిచేస్తున్నారు. దక్షిణాఫ్రికా, నమీబియాలతో కలిసి 2027 ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచకప్‌కు జింబాబ్వే సహ-ఆతిథ్యం ఇవ్వనున్న తరుణంలో ముకులాని నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ మళ్లీ ఆఫ్రికాకు తిరిగి వస్తున్న వేళ, ఆయన అనుభవం ఐసీసీకి కీలకం కానుంది. ఈ సందర్భంగా ముకులాని మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచిన ఐసీసీ బోర్డు డైరెక్టర్లకు కృతజ్ఞతలు. ఐసీసీ ఛైర్మన్ జై షా నాయకత్వంలో పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను. ఆయన మార్గదర్శకత్వంలో క్రికెట్‌ను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తాను. ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం వంటి ఉత్తేజకరమైన ఈ సమయంలో, ప్రపంచ క్రికెట్ ప్రయోజనాల కోసం పనిచేస్తాను" అని తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జై షా స్పందిస్తూ.. "డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైన తవెంగ్వా ముకులానీకి అభినందనలు. క్రికెట్ పరిపాలనలో ఆయన అనుభవం, ప్రపంచ ఆటపై ఆయనకున్న అవగాహన ఐసీసీ బోర్డుకు అమూల్యమైనవి. ఆయన నియామకం జింబాబ్వేకు ఒక చారిత్రక మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ను బలోపేతం చేయడానికి ఆయనతో కలిసి పనిచేస్తాను" అని పేర్కొన్నారు.

## ట్రంప్ తనయులకు సంబంధించిన కంపెనీతో పాక్ డీల్..

పాక్‌లో ప్రైవేటు డిఫెన్స్ సంస్థలు ఇంకా శైశవ దశలో ఉన్నందుకు తమ లాంటి సంస్థల అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇక పాక్‌లో డిఫెన్స్ ఉత్పత్తుల తయారీకి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని కూడా వెలికోవిచ్ తెలిపారు. ఈ డీల్ వెనుక ట్రంప్ కుటుంబం ఇన్‌ఫ్లుయెన్స్ ఉందన్న వాదనలను సంస్థ సీఈఓ ఫాక్స్ కొట్టిపారేశారు. కేవలం తమ ప్రతిభ, గుర్తింపు ఆధారంగా పాక్ నుంచి ఈ కాంట్రాక్ట్ దక్కించుకున్నామని చెప్పారు. తమ కంపెనీ రోజువారీ కార్యకలాపాలు, నిర్వహణలో ట్రంప్ తనయులు పాలుపంచుకోరని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, అమెరికన్ వెంచర్స్ అనే ఇన్వెస్ట్‌మండ్ ఫండ్ ద్వారా ట్రంప్ సోదరులు ఆరియస్ సంస్థలో పెట్టుబడి పెట్టారు. ఆరియస్, పవర్‌అజ్ విలీనం తరువాత సంస్థలో ట్రంప్ సోదరుల వాటా 9.9 శాతంగా ఉంటుందని సమాచారం. ఈ పరిణామాలపై డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ప్రతినిధి స్పందించారు. ట్రంప్ జూనియర్ కేవలం పెట్టుబడిదారుగా మాత్రమే ఉన్నారని అన్నారు. కంపెనీ నిర్వహణ, కాంట్రాక్టులు వంటి విషయాలతో ఆయనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఉదంతంపై ఎరిక్ ట్రంప్ ఇంకా స్పందించాల్సి ఉంది.

## తిరుమల చేరుకున్న ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. రేపు శ్రీవారి దర్శనం

ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు నరేశ్, రిసెప్షన్ అధికారులు భాస్కర్, సాత్రే నాయక్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు, రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్‌కు జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు విమానాశ్రయంలో గవర్నర్‌కు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు: రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఛార్జీల విషయంలో అమెరికా ఒత్తిడి ఉందా?

యూపీఐపై కొత్తగా తీసుకొచ్చిన 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్-ఎండీఆర్ నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా చర్చకు దారితీసింది. ఆ ఛార్జీల నిర్ణయం వెనుక అమెరికా ఒత్తిడి ఉందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఆర్థిక శాఖ ఖండించింది. ఇందులో ఎలాంటి విదేశీ ఒత్తిడి లేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ క్రెడిట్ కార్డులకు యూపీఐలో అవకాశం కల్పించేందుకే ఆ నిర్ణయం తీసుకున్నారన్న వాదనలో నిజం లేదని తెలిపింది.

### అమెరికా కార్డులకు ప్రయోజనం ఏంటి?

యూపీఐలో క్రెడిట్ లావాదేవీలకు ప్రస్తుతం రూపే క్రెడిట్ కార్డులకు మాత్రమే అవకాశం ఉందని ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం-ఐఖీూ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 15న ఎన్‌పీసీఐ విడుదల చేసిన తాజా సర్క్యులర్‌లో కూడా ఇదే విధానం ఉందని తెలిపింది. ఇతర దేశాలకు చెందిన క్రెడిట్ కార్డులను యూపీఐ క్రెడిట్ లావాదేవీలకు అనుసంధానం చేసే అవకాశం ఇవ్వలేదని పేర్కొంది. అందువల్ల 0.4 శాతం ఎండీఆర్ నిర్ణయం అమెరికా క్రెడిట్ కార్డు సంస్థలకు ప్రయోజనం కల్పించేందుకు తీసుకున్నదనే ఆరోపణకు ఆధారం లేదని కేంద్రం చెబుతోంది. యూపీఐలో రూపే క్రెడిట్ కార్డులను వినియోగదారులకు ప్రధాన ఎంపికగా మార్చడమే తమ విధానమని ఐఖీూ తెలిపింది. అమెరికా ఎలక్ట్రానిక్ చెల్లింపుల సంస్థలకు యూపీఐలో సమాన అవకాశాలు లేవంటూ అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం-యూఎస్‌టీఆర్ 2026 నివేదికలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రం వివరణ ఇచ్చింది. ఎన్‌పీసీఐ ప్రకారం, ఎంపిక చేసిన అధిక విలువైన యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ తీసుకురావడం వెనుక ప్రధాన కారణం డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు ఆదాయ నమూనా కల్పించడమే. యూపీఐలో ప్రస్తుతం పెద్ద సంస్థల ఆధిపత్యం ఎక్కువగా ఉందని కేంద్రం చెబుతోంది. 2020లో థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్లకు 30 శాతం మార్కెట్ వాటా పరిమితిని ఎన్‌పీసీఐ తీసుకొచ్చింది. అయితే చిన్న కంపెనీలు మార్కెట్లో పెద్ద సంస్థలతో పోటీ పడేందుకు తగిన ఆదాయ మార్గం లేకపోవడంతో ఆ పరిమితిని అమలు చేయడం కష్టంగా మారిందని తెలిపింది. ఎంపిక చేసిన అధిక విలువ లావాదేవీలపై ఎండీఆర్ విధించడం ద్వారా చిన్న సంస్థలకు కూడా ఆదాయ మార్గం ఏర్పడుతుందని

## టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ - భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి సీఎం చంద్రబాబు ఆలయంలో పూజలు నిర్వహించారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు : అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు, "ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారబోతుంది. భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. సానుకూల దృక్పథం ఉంటే ఉన్నతస్థానాలకు వెళ్లగలరు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్‌బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రతి పేదవాడికి తాగునీరు అందించాలనేదే ప్రధాని లక్ష్యం. సుమారు 11 కోట్లమంది పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నారు. కొవిడ్ సంక్షోభంలోనూ ప్రధాని మోదీ మంచి పాలన అందించారు. కొవిడ్ సమయంలో 140 కోట్ల మందిని ప్రధాని మోదీ కాపాడారు. ప్రధాని మోదీ ఉచితంగా దేశ ప్రజలకు కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. ప్రపంచంలోని 101 దేశాలకు ప్రధాని మోదీ కొవిడ్ వ్యాక్సిన్లు పంపారు. గతంలో భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకునేది, ప్రస్తుతం భారత్‌లోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతుంది. టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీనే. మహిళలే కేంద్రంగా దేశంలో అభివృద్ధి జరుగుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. "మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. బేటీ బచావో బేటీ పడావో, ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతోంది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతోందో ప్రధాని చూపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ సత్తాను ప్రధాని మోదీ ప్రపంచానికి చూపించారు. దేశంలో తీవ్రవాదం లేకుండా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారు. ప్రధాని మోదీ చర్యల వల్ల దేశంలో తీవ్రవాదం అంతమైంది. సుదీర్ఘకాలం నలిగిన అయోధ్య సమస్యను ప్రధాని పరిష్కరించారు. అయోధ్యలో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మిస్తాం.

## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం: కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం

మొదటి పేజి తరువాయి



జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లాల వారీగా పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ క్షేత్రస్థాయి కార్యాచరణ చేపడుతుందని, త్వరలోనే తాను స్వయంగా కరవు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్
## ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు

మొదటి పేజి తరువాయి



ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో 12 చిప్ తయారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని ప్రధాని వెల్లడించారు. రానున్న దశలో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. చిప్ డిజైన్, అసెంబ్లీకి మాత్రమే పరిమితం కాకుండా, చిప్ తయారీ, అధునాతన ప్యాకేజింగ్, పరికరాలు, ముడి పదార్థాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాలను కలిపి పూర్తి సెమీకండక్టర్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని వివరించారు.

### మిషన్ 2.0కు భారీగా నిధులు

భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద ప్రభుత్వం కేటాయింపులను భారీగా పెంచిందని మోదీ తెలిపారు. మొదటి దశలో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న కేటాయింపులను 13.5 బిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. దేశంలో సెమీకండక్టర్ రంగం ఎదగడం వల్ల పెట్టుబడులు పెరగడంతో పాటు కొత్త కంపెనీలు, ఉద్యోగాలు, పరిశోధన అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో కొన్ని ప్రాంతాలపై ఉన్న ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో భారత్‌కు ఇది ఒక పెద్ద అవకాశంగా మారుతుందని చెప్పారు.

### 15 రోజుల్లోనే!

భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో గత 15 రోజుల పరిణామాలను చూస్తే అర్థమవుతుందని మోదీ అన్నారు. సెప్టెంబర్‌లో ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ జరిగిందని గుర్తుచేశారు. అక్కడ ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటం టెక్నాలజీల ద్వారా సమ్మిళిత ఆర్థిక సేవలపై చర్చ జరిగిందన్నారు. అదే సమయంలో దేశంలో సుమారు 3 వేల కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సరుకు రవాణా వేగం పెరుగుతుందని, లాజిస్టిక్స్ మరింత మెరుగవుతాయని తెలిపారు. మెరుగైన రవాణా వ్యవస్థ తయారీ రంగానికి మరింత బలాన్ని ఇస్తుందని మోదీ చెప్పారు.

### ఆర్థిక వృద్ధి- ప్రపంచ నమ్మకం

భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని అన్నారు. అదే సమయంలో ప్రపంచ దేశాలకు భారత్‌పై ఉన్న విశ్వాసం కూడా పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుత సవాళ్ల మధ్య కూడా దేశం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు. జపాన్‌కు చెందిన రేటింగ్ సంస్థ జేసీఆర్ఏ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌లో తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ సరఫరా వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదగడానికి సెమీకండక్టర్ రంగం ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు.

## కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

## 2వేల పానీపూరీలతో 13 అడుగుల గణేశుడి విగ్రహం తయారీ

మొదటి పేజి తరువాయి

### పానీపూరీలతో భారీ గణపతి- వైరల్ అవుతున్న వినూత్న విగ్రహం వీడియో
### రెండు నెలల పాటు శ్రమించి గణేశుడి విగ్రహానికి ప్రాణం పోసిన కళాకారులు



ఢిల్లీ : దేశవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా ఈ నవరాత్రుల్లో భక్తులు తమ భక్తికి సృజనాత్మకతను జోడించి వినూత్న రీతిలో భారీ గణనాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించడాన్ని మనం చూస్తుంటాం. ఈ ఏడాది కూడా మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వీటిలో పుణెలో కొలువుదీరిన 'పానీపూరీ గణపతి' విగ్రహం ఒకటి. ఈ పానీపూరీ గణనాథుడ్ని చూసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అందుకే ఈ స్టోరీలో ఈ భిన్నమైన విగ్రహ తయారీకి ఎన్ని పానీపూరీలను వాడారు? ఆ విగ్రహం ఎత్తు ఎంత? దాన్ని ఎవరు తయారుచేశారు? తదితర విషయాలు తెలుసుకుందాం.

### రెండు నెలలు శ్రమించి

పుణెలోని ఫెర్గూసన్ కాలేజ్ రోడ్డులో ఉన్న 'గణేశ్ భేల్' షాపు యజమానులైన రూపేశ్, దినేశ్ గుడ్మేవార్ (ఇద్దరు సోదరులు) ఈ వినూత్న బొజ్జ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 21,000 పానీపూరీలను ఉపయోగించి 13 అడుగుల ఎత్తైన విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇద్దరు సోదరులు రెండు నెలల పాటు శ్రమించి ఈ విగ్రహానికి అందమైన రూపానిచ్చారు. అంతేకాకుండా ఈ విగ్రహం పాడవకుండా ఉండేందుకు, దాని భద్రతను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఇద్దరు కళాకారులు నిరంతరం మండపం వద్దే ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ పానీపూరీ గణపయ్యకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### సోదరుల అద్భుత కళాఖండం

స్వతహాగా కళాకారులైన రూపేశ్, దినేశ్ గుడ్మేవార్‌లు తమ వ్యాపారానికి సంబంధించిన పదార్థాలను ఉపయోగించి గణపయ్యకు ఒక విలక్షణమైన రూపాన్ని ఎలా ఇవ్వొచ్చని ఆలోచించారు. అప్పుడే వారికి తమ వ్యాపారంలో ముఖ్య భాగమైన పానీపూరీలతో గణేశుడి విగ్రహాన్ని తీర్చిదిద్దాలనే ఆలోచన వచ్చింది. అయితే ఈ ఆలోచన వినడానికి సులభంగా అనిపించినా, దానిని ఆచరణలో పెట్టడం అంత సులభం కాదనే విషయాన్ని ఆ సోదరులు గ్రహించారు. ఎందుకంటే పానీపూరీలు తేలికగా ఉంటాయి. అలాగే తేమకు సులభంగా ప్రభావితమవుతాయి. అందుకే విగ్రహం ఆకృతికి, స్థిరత్వానికి భంగం కలగకుండా పానీపూరీలను ఎలా అమర్చవచ్చనే దానిపై ఆ సోదరులు సుమారు ఆరు నెలల పాటు చర్చించి, అధ్యయనం చేశారు. రెండు నెలల క్రితం విగ్రహం రూపకల్పన పనులు ప్రారంభించారు.

'పూజ, దర్శనం కోసం వేరే విగ్రహం ఏర్పాటు'

వెదురు, కాగితంతో చేసిన ఫ్రేమ్‌పై 13 అడుగుల గణపతి విగ్రహం రూపుదిద్దుకునే వరకు పానీపూరీలను ఒక్కొక్కటిగా అమర్చామని రూపేశ్ వివరించారు. ఈ పెద్ద విగ్రహాన్ని కేవలం కళాత్మక ప్రదర్శన కోసం మాత్రమే రూపొందించామని చెప్పారు. పూజ, దర్శనం కోసం దాని పక్కన ఒక చిన్న గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించామని వెల్లడించారు. అందువల్ల భక్తులు పానీపూరీలతో చేసిన గణేశుడి విగ్రహాన్ని సందర్శించి, పక్కనే ఉన్న చిన్న విగ్రహం వద్ద పూజలు చేస్తున్నారని స్పష్టం చేశారు. "పానీపూరీలతో చేసిన ఈ ప్రతిష్ఠాత్మక గణేశుడి విగ్రహాన్ని చెక్కుచెదరకుండా చూసుకోవడం అంత సులువైన పని కాదు. అందుకే 24 గంటలూ అప్రమత్తంగా ఉంటున్నాం. ఎందుకంటే గాలిలో తేమ వల్ల పానీపూరీలు మెత్తగా అయిపోతాయి. అలాగే దుమ్ము, ధూళి, తేమ వల్ల పాడైపోతాయి. అందుకే విగ్రహాన్ని పర్యవేక్షించడానికి, ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించడానికి ఇద్దరు కళాకారులు మండపంలోనే ఉంటారు. పుణెలోని అనూహ్యమైన రుతుపవన వాతావరణం నుంచి ఈ భిన్నమైన విగ్రహాన్ని కాపాడటానికి అదనపు జాగ్రత్తలు కూడా తీసుకున్నాం" అని దినేశ్ స్పష్టం చేశారు.

### సేంద్రీయ ఎరువుగా మారనున్న పానీపూరీలు

గణేశ్ నవరాత్రుల తర్వాత ఈ పానీపూరీ గణేశుడి విగ్రహాన్ని నిమజ్జనం చేయమని సోదరులిద్దరూ (రూపేశ్, దినేశ్) చెప్పారు. అనంత చతుర్దశి తర్వాత అందరిలా ఈ విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయమని స్పష్టం చేశారు. అందుకు బదులుగా విగ్రహ తయారీలో వాడిన 21,000 పానీపూరీలను సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగిస్తామని అన్నారు. ఆహార పదార్థాలు జలాశయాల్లోకి చేరకుండా నివారించడం, అలాగే ఈ వేడుకను పర్యావరణహితంగా జరుపుకోవాలనే సందేశాన్ని ఇవ్వడం కోసం తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# సంపాదకీయం

## 'సబ్‌కా సాథ్.. 'సబ్‌కా వికాస్.. 'సబ్‌కా విశ్వాస్..

మోదీ దార్శనిక నాయకత్వ తారకమంత్రం. భారతదేశ అభివృద్ధి ప్రస్థానాన్ని అది సదా సార్వజనీనంగా, సర్వతోముఖంగా నిలుపుతోంది. గడచిన పాతికేళ్లలో కోట్లాది ప్రజల, ప్రత్యేకించి పేదఅణగారిన వర్గాలవారి జీవితాలను మోదీ తన విశిష్ట పాలనా దక్షతతో అమితంగా ప్రభావితం చేశారు. ఆర్థిక ప్రగతిపై ఆయన విధానం అందరికీ ఆదర్శప్రాయం. వెనుకబడిన జిల్లాలను 'ఆకాంక్షాత్మక జిల్లాలు'గా, సరిహద్దు గ్రామాలను 'సమర్థప్రథమ గ్రామాలు'గా, ఈశాన్య ప్రాంతాన్ని 'అష్టలక్ష్మి'గా అభివర్ణించడం ఆయన పరిణామాత్మక దృక్పథానికి ప్రతీక. ఈ విధానం భౌగోళిక వివక్షను సాధికారతగా రూపుదిద్ది, వికసిత భారత్ దిశగా ప్రస్థానంలో వివిధ వర్గాల క్రియాశీల భాగస్వామ్యానికి బాటలు వేసింది. 'పీఎం జన్మాన్, పీఎం జన్-ధన్, పీఎం- గరీబ్ కల్యాణ్ యోజన' వంటి పథకాలే ఈ విజయానికి నిదర్శనం. వీటితో పాటు ఇతరత్రా అమలుపరుస్తోన్న కార్యక్రమాలు కూడా సార్వజనీన ప్రగతి, సామాజిక సాధికారతపై ప్రధానమంత్రి నిబద్ధతను చాటిచెబుతున్నాయి. కనుకనే దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారు. ఈ అపూర్వ పురోగతి మన జాతి జీవనంలోనే కాకుండా సమస్త మానవాళి చరిత్రలో కూడా ఒక చిరస్మరణీయ మలుపు. ప్రపంచవ్యాప్తంగా పేదరికం, ఆకలి దప్పుల నుంచి నిరుపేదలు శాశ్వతంగా బయటపడే రోజు త్వరలోనే తప్పక వస్తుందనడానికి ఈ భారత విజయం ఒక శుభ సంకేతం. సార్వజనీన వృద్ధికి మరింత భరోసా, సుస్థిరత కల్పించేందుకు ప్రధాని మోదీ 'నీలి ఆర్థిక వ్యవస్థ'పై దృష్టి సారించారు. హరిత విప్లవం 1960ల్లో దేశ ప్రజల క్షుద్బాధను తీర్చింది. తదాదిగా ప్రపంచ ఆహార భద్రతలో భారత్ పాత్ర మరింత పటిష్ఠమవుతోంది. బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల ఉత్పత్తిలో భారత్ నేడు ప్రపంచ అగ్ర దేశాలలో ఒకటిగా నిలిచింది. హరిత విప్లవం శ్వేత విప్లవంతో దేశంలో పాల కొరత తీరిపోయింది. పాడి ఉత్పత్తులపై మన పరాధీనత తొలగిపోయింది. భారత్ ఇప్పుడు పాడి ఉత్పత్తులలో ప్రపంచ అగ్రగామిగా వెలుగొందుతోంది. ఈ ఆహారోత్పత్తి విజయాలతో ప్రజల్లో, ముఖ్యంగా బాలల్లో పోషకాహార లోపం గణనీయంగా తగ్గింది. మన విజయగాథలో ఇవాళ నీలి విప్లవం మరో ఉజ్వల అధ్యాయంగా నిలుస్తోంది. ప్రకృతి మాత కరుణతో మన దేశానికి 11,000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం సమకూరింది. ప్రాచీన కాలం నుంచీ సముద్రయానం, విదేశీ వాణిజ్యంలో మనకొక సుసంపన్న సంప్రదాయం కూడా ఉంది. అలాగే, మనకు మన భూభాగాల పరివేష్ఠిత సముద్రాలలో దాదాపు 24 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో ప్రత్యేక ఆర్థిక మండలం (ఈఈజడ్) కూడా ఉంది. సముద్ర సంపదపరంగానూ ప్రపంచంలో భారత్ కీలక స్థానంలో నిలుస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వం 2019లో మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఆ విధంగా మత్స్య రంగం తొలిసారి ఒక మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో "మన జాతీయ పతాకంలోని నీలి చక్రం 'నీలి విప్లవం'- అంటే సముద్ర ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది" అని నరేంద్ర మోదీ అభివర్ణించారు. భారత మత్స్య- జల సాగు రంగం (ఆక్వా కల్చర్/ ఫిషరీస్ సెక్టార్) గడచిన దశాబ్ద కాలంలో మన ఆర్థిక వ్యవస్థలో ఒక వాస్తవిక ఉషోదయ రంగంగా ఆవిర్భవించింది. అంతర్జాతీయంగా చేపల ఉత్పత్తిలో సుమారు 8 శాతం వాటాతో మన దేశం నేడు రెండో స్థానంలో ఉంది. ఇంచుమించు 3 కోట్ల మంది జాలర్లు, చేపల పెంపకందారుల జీవనోపాధికి ఇప్పుడిది ఒక పెద్ద ఆసరాగా ఉంది. అంతేకాకుండా దేశంలో ఆహార భద్రతకూ ఈ రంగం గణనీయంగా దోహదం చేస్తోంది. 2024-25లో మన చేపల ఉత్పత్తి సామర్థ్యం 195 లక్షల టన్నుల స్థాయిని మించిపోయింది. ఈ భారీ ఉత్పత్తి మత్స్య రంగం అద్భుత పురోగమనాన్ని స్పష్టం చేస్తోంది. మత్స్య, -పశుసంవర్ధక, -పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒడిషాలో, లక్షదీవులలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు నేను హాజరయ్యాను. వీటిలో మొదటిది- సముద్రపు లోతుల్లోని మత్స్య సంపద సుస్థిర వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, భారత పతాకం గల నౌకలకు అధికార పత్రాల ప్రదానానికి ఉద్దేశించిన జాతీయ కార్యక్రమం. రెండోది- మత్స్య రంగంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమం. కేంద్ర మత్స్య, -పశుసంవర్ధక, -పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాలను నిర్వహించడం నాకెంతో సంతోషాన్నిచ్చింది. సముద్ర మత్స్య పరిశ్రమలో వృద్ధి, సుస్థిరత, సౌభాగ్య సహిత నవశకం వైపు పయనించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ సంస్థలు, మన మత్స్యకార సంఘాల సమష్టి సంకల్పాన్ని ఆ కార్యక్రమాలు ప్రతిబింబించాయి. బాధ్యతాయుత చేపల వేట పద్ధతులు మన దేశ భవిష్యత్తుకు కచ్చితంగా విలువైన మూలధనమేనని నేను ప్రగాఢంగా విశ్వసిస్తాను. నేను ఉపరాష్ట్రపతిగా గత నెలలో లక్ష దీవులలో తొలిసారి పర్యటించాను. ఆ సందర్భంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద అక్కడ అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని తెలిసి చాలా ఆనందించాను. గత ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ కూడా మన 'ఈఈజడ్' పరిధిలోని జలాల్లో నిబిడీకృత సామర్థ్యం సద్వినియోగం కాకపోవడాన్ని గుర్తించింది. దీని పరిధితోపాటు అంతర్జాతీయ జలాల్లోని మత్స్య సంపద సుస్థిర వినియోగం దిశగా ఒక ప్రగతిశీల విధాన చట్రాన్ని ప్రకటించింది. ఈ కొత్త సరిహద్దుల్లో మన మత్స్యకారులు ధైర్యంగా వేటాడేందుకు ఈ కొత్త విధాన చట్రం తోడ్పడుతుంది. మన మత్స్యకారులకు ఈ కొత్త చట్రం ఎనలేని ప్రాధాన్యమివ్వడం నాకెంతో ఆనందదాయకంగా ఉంది. 'ఈఈజడ్'లో మత్స్య రంగంపై రూపొందించిన నిబంధనలు, అంతర్జాతీయ జలాల్లో వేటకు సంబంధించిన 2025 నాటి

# ఐరోపాలో మారుతున్న రాజకీయాలు



జర్మనీలో ఇటీవల జరిగిన సక్సోనీ-యాన్‌హాల్ట్ రాష్ట్ర ఎన్నికల్లో అతిమితవాద ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ(ఏఎఫ్‌డీ) పార్టీ 44శాతం ఓట్లు గెలుచుకోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరవాత జర్మనీలో ఒక అతిమితవాద పక్షం ఇంత విజయం సాధించడం ఇదే ప్రథమం. ఇప్పటివరకు సామ్యవాద, సంక్షేమ సూత్రాలకు పట్టంకడుతూ వచ్చిన ఐరోపాలో మళ్లీ నాజీ, ఫాసిస్టు భావజాలం మొగ్గతొడుగుతోందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐరోపాలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. కొవిడ్ వల్ల సరఫరా గొలుసులు విచ్ఛిన్నం కావడం, అమెరికా-చైనా ఆర్థిక వైరం పెరుగుతుండటం, డొనాల్డ్ ట్రంప్ తమ పర భేదం లేకుండా చిరకాల యూరోపియన్ మిత్రదేశాల పైనా ఆంక్షల అస్త్రం ఝుళిపించడం వంటివి ఆ ఖండంలో ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు వ్యతిరేకంగా ఐరోపా దేశాలకు ట్రంప్ పూర్తి అండదండలు ఇవ్వకపోవడం, రక్షణ బడ్జెట్‌ను పెంచుకోండంటూ దబాయించడం, ఐరోపాలోని అతిమితవాద పక్షాలవైపు అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మొగ్గు చూపడం రాజకీయంగా చిక్కు పరిస్థితిని సృష్టిస్తోంది. మారిన ప్రపంచ ఆర్థిక వాతావరణంతో ఐరోపా దేశాల్లో జీవన వ్యయంతో పాటు ప్రభుత్వాలపై రుణభారమూ గణనీయంగా పెరుగుతోంది. ఇలాంటి తరుణంలోనే ఐరోపా దేశాలకు వలసలు పోటెత్తుతుండటం అక్కడి ప్రజల్లో నిరసనాగ్రహాలను రేపుతోంది. వలసదారుల వల్ల తమకు ఎంట్రీ స్థాయి ఉద్యోగాలు దొరక్కుండా పోతున్నాయనీ, నిరుద్యోగం పెరుగుతోందనీ ఐరోపా యువత భావిస్తోంది.

### ఉక్రెయిన్‌కు సాయంపై ఆగ్రహం

వచ్చే ఏడాది ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, పోలాండ్, గ్రీస్, ఫిన్లాండ్, ఎస్టోనియా, స్లొవేకియా, స్లొవేనియా దేశాల్లో కీలకమైన పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి తోడు జర్మనీలో ఫెడరల్ అధ్యక్ష పదవికి పరోక్ష ఎన్నికను నిర్వహిస్తారు. ఇలాంటి కీలక సమయంలో అక్కడి సక్సోనీ-యాన్‌హాల్ట్ రాష్ట్రంలో ఏఎఫ్‌డీ విజయం సాధించడాన్ని ఐరోపా మొత్తానికి ఒక హెచ్చరికగా విశ్లేషిస్తున్నారు. ఫ్రాన్స్‌లో అతిమితవాద నాయకురాలు మరీన్ లే పెన్ ఇప్పటికే ముందంజలో ఉన్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలు సూచిస్తున్నాయి. ఇంతకాలం ఐరోపా దేశాల్లో అతిమితవాద పార్టీలకు జనాదరణ అంతంత మాత్రంగానే ఉండేది. ఇవి ఎప్పుడైనా కాస్త చెప్పుకోదగ్గ సంఖ్యలో ఓట్లు, సీట్లు సాధించినా కన్సర్వేటివ్(మితవాద) పార్టీలు, వామపక్ష, సోషలిస్టు పక్షాలు పరస్పరం చేతులు కలిపి సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వచ్చాయి. అలా అతిమితవాదులను అవి అధికారానికి దూరంగా ఉంచుతున్నాయి. కానీ, ఈసారి జర్మనీలో రాష్ట్రస్థాయిలో ఏఎఫ్‌డీ సొంతంగా 44శాతం ఓట్లు సాధించడంతో వచ్చే ఏడాది ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో అతిమితవాదులు సొంతంగా, సాధారణ మెజారిటీనైనా సాధిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అతిమితవాదులకు మెజారిటీ రాకపోయినా ఐరోపా పార్లమెంట్లలో వారి బలం పెరిగితే వలసలు, జాతీయ భద్రత, వాతావరణ మార్పుల నిరోధంపై ఆయా దేశాలు సమష్టి సహకారం సాధించడం కష్టమవుతుంది. ఏఎఫ్‌డీ మాదిరిగానే హంగరీకి చెందిన ఫిడెజ్ వంటి అతిమితవాద పార్టీలు ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాల ఆర్థిక సాయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ యుద్ధం వల్లే జర్మనీకి చవకైన రష్యన్ చమురు, గ్యాస్‌ల ఎగుమతి నిలిచిపోయి ద్రవ్యోల్బణం పెరిగిందని ఏఎఫ్‌డీ విమర్శిస్తోంది. ఉక్రెయిన్‌కు సైనిక సాయాన్ని నిలిపేయాలనీ, రష్యన్ ఇంధన దిగుమతులను పునరుద్ధరించాలనీ ఏఎఫ్‌డీ సక్సోనీ-యాన్‌హాల్ట్ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసింది. ఇక ఫ్రాన్స్‌లో ప్రాబల్యం పెంచుకుంటున్న అతిమితవాది మరీన్ లే పెన్‌కు రష్యాతో ఆర్థిక, రాజకీయ సంబంధాలు ఉన్నాయి. లే పెన్ పార్టీ అయిన నేషనల్ ర్యాలీ రష్యాతో సంబంధం ఉన్న బ్యాంకుల నుంచి గతంలో పెద్దమొత్తంలో రుణాలు పొందింది. లే పెన్ ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను వ్యతిరేకిస్తున్నా, 'యుద్ధం ముగిశాక ఈయూ-రష్యా మధ్య సయోధ్య'ను వాంఛిస్తున్నారు. అలాగని ఐరోపా దేశాల్లోని అతిమితవాద పార్టీలన్నీ రష్యాకు అనుకూలం కాదు.

జనాకర్షణను తగ్గించే ప్రయత్నాలు

ఏఎఫ్‌డీ, నేషనల్ ర్యాలీ వంటి అతిమితవాద పార్టీలకు పార్లమెంటులో మెజారిటీ దక్కకుండా చూడటానికి మితవాద-మధ్యేవాద, వామపక్ష-మధ్యేవాద పార్టీలు, వాటి ప్రభుత్వాలు వేగంగా అడుగులు వేయనారంభించాయి. ఏఎఫ్‌డీ, నేషనల్ ర్యాలీ వంటి పార్టీల నినాదాలు, విధానాల్లోని కొన్ని అంశాలను స్వీకరించడం ద్వారా వాటిపై జనాకర్షణను తగ్గించేందుకు అవి ప్రయత్నిస్తున్నాయి. సరిహద్దులను కట్టుదిట్టం చేస్తూ వలసలను నిరోధిస్తున్నాయి. ఆశ్రయం కోరిన వలసదారులను వేగంగా తిప్పిపంపే ప్రక్రియనూ చేపడుతున్నాయి. వలసలతోపాటు ద్రవ్యోల్బణం, అధిక ఇంధన ధరలు వంటి అంశాలు ఓటర్లను అతిమితవాదులవైపు ఆకర్షిస్తున్నాయని గ్రహించి, హరిత ఇంధనాలకు మారే ప్రక్రియను ఆలస్యం చేస్తున్నాయి. ఏతావాతా 2027లో జరిగే ఎన్నికలు, ఫలితాలు ఐరోపాపై రాజకీయంగా, ఆర్థికంగా తీవ్ర ప్రభావం చూపనున్నాయి.ఐరోపాలో మారుతున్న రాజకీయాలు జర్మనీలో ఇటీవల జరిగిన సక్సోనీ-యాన్‌హాల్ట్ రాష్ట్ర ఎన్నికల్లో అతిమితవాద ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ(ఏఎఫ్‌డీ) పార్టీ 44శాతం ఓట్లు గెలుచుకోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరవాత జర్మనీలో ఒక అతిమితవాద పక్షం ఇంత విజయం సాధించడం ఇదే ప్రథమం. ఇప్పటివరకు సామ్యవాద, సంక్షేమ సూత్రాలకు పట్టంకడుతూ వచ్చిన ఐరోపాలో మళ్లీ నాజీ, ఫాసిస్టు భావజాలం మొగ్గతొడుగుతోందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఐరోపాలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. కొవిడ్ వల్ల సరఫరా గొలుసులు విచ్ఛిన్నం కావడం, అమెరికా-చైనా ఆర్థిక వైరం పెరుగుతుండటం, డొనాల్డ్ ట్రంప్ తమ పర భేదం లేకుండా చిరకాల యూరోపియన్ మిత్రదేశాల పైనా ఆంక్షల అస్త్రం ఝుళిపించడం వంటివి ఆ ఖండంలో ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు వ్యతిరేకంగా ఐరోపా దేశాలకు ట్రంప్ పూర్తి అండదండలు ఇవ్వకపోవడం, రక్షణ బడ్జెట్‌ను పెంచుకోండంటూ దబాయించడం, ఐరోపాలోని అతిమితవాద పక్షాలవైపు అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మొగ్గు చూపడం రాజకీయంగా చిక్కు పరిస్థితిని సృష్టిస్తోంది. మారిన ప్రపంచ ఆర్థిక వాతావరణంతో ఐరోపా దేశాల్లో జీవన వ్యయంతో పాటు ప్రభుత్వాలపై రుణభారమూ గణనీయంగా పెరుగుతోంది. ఇలాంటి తరుణంలోనే ఐరోపా దేశాలకు వలసలు పోటెత్తుతుండటం అక్కడి ప్రజల్లో నిరసనాగ్రహాలను రేపుతోంది. వలసదారుల వల్ల తమకు ఎంట్రీ స్థాయి ఉద్యోగాలు దొరక్కుండా పోతున్నాయనీ, నిరుద్యోగం పెరుగుతోందనీ ఐరోపా యువత భావిస్తోంది.

ఉక్రెయిన్‌కు సాయంపై ఆగ్రహం

వచ్చే ఏడాది ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, పోలాండ్, గ్రీస్, ఫిన్లాండ్, ఎస్టోనియా, స్లొవేకియా, స్లొవేనియా దేశాల్లో కీలకమైన పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి తోడు జర్మనీలో ఫెడరల్ అధ్యక్ష పదవికి పరోక్ష ఎన్నికను నిర్వహిస్తారు. ఇలాంటి కీలక సమయంలో అక్కడి సక్సోనీ-యాన్‌హాల్ట్ రాష్ట్రంలో ఏఎఫ్‌డీ విజయం సాధించడాన్ని ఐరోపా మొత్తానికి ఒక హెచ్చరికగా విశ్లేషిస్తున్నారు. ఫ్రాన్స్‌లో అతిమితవాద నాయకురాలు మరీన్ లే పెన్ ఇప్పటికే ముందంజలో ఉన్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలు సూచిస్తున్నాయి. ఇంతకాలం ఐరోపా దేశాల్లో అతిమితవాద పార్టీలకు జనాదరణ అంతంత మాత్రంగానే ఉండేది. ఇవి ఎప్పుడైనా కాస్త చెప్పుకోదగ్గ సంఖ్యలో ఓట్లు, సీట్లు సాధించినా కన్సర్వేటివ్(మితవాద) పార్టీలు, వామపక్ష, సోషలిస్టు పక్షాలు పరస్పరం చేతులు కలిపి సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వచ్చాయి. అలా అతిమితవాదులను అవి అధికారానికి దూరంగా ఉంచుతున్నాయి. కానీ, ఈసారి జర్మనీలో రాష్ట్రస్థాయిలో ఏఎఫ్‌డీ సొంతంగా 44శాతం ఓట్లు సాధించడంతో వచ్చే ఏడాది ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో అతిమితవాదులు సొంతంగా, సాధారణ మెజారిటీనైనా సాధిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అతిమితవాదులకు మెజారిటీ రాకపోయినా ఐరోపా పార్లమెంట్లలో వారి బలం పెరిగితే వలసలు, జాతీయ భద్రత, వాతావరణ మార్పుల నిరోధంపై ఆయా దేశాలు సమష్టి సహకారం సాధించడం కష్టమవుతుంది. ఏఎఫ్‌డీ మాదిరిగానే హంగరీకి చెందిన ఫిడెజ్ వంటి అతిమితవాద పార్టీలు ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాల ఆర్థిక సాయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ యుద్ధం వల్లే జర్మనీకి చవకైన రష్యన్ చమురు, గ్యాస్‌ల ఎగుమతి నిలిచిపోయి ద్రవ్యోల్బణం పెరిగిందని ఏఎఫ్‌డీ విమర్శిస్తోంది. ఉక్రెయిన్‌కు సైనిక సాయాన్ని నిలిపేయాలనీ, రష్యన్ ఇంధన దిగుమతులను పునరుద్ధరించాలనీ

# విమోచన ఉద్యమంలో స్వయంసేవకుల పాత్ర..

హైదరాబాద్ విమోచన ఉద్యమం ఒకట్రెండు సంస్థలకు పరిమితం కాకుండా హిందూ ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకోవాలని, స్వయంసేవకులు సత్యాగ్రహంలో పాల్గొని జాతీయతా చైతన్యం కలిగించేలా చూస్తానని ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులైన డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ స్పష్టం చేశారు. ఆర్య సమాజ్ అభ్యర్థన మేరకు విదర్భ, మరాఠ్వాడ, రాజస్థాన్, మధ్య భారత్ ప్రాంతాల నుండి 2000 మందికి పైగా స్వయంసేవకులు బృందాలుగా ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

### కేసరి తదితర పత్రికలు, గ్రంథాలే మూలం

ఈ చారిత్రక వివరాలు 'నిజాం రూల్ అన్ మాస్క్ డ్' (పుటలు 72 & 73), సంఘ అభిలేఖాగార్ (=నా ఆర్కీవ్స్), ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు నడిపిన 'కేసరి' పత్రిక వార్తలు, ద.గ. దేశ్‌పాండే రచించిన హైదరాబాద్, వర్హాడ్ ముక్తి సంగ్రామ్ (1987) గ్రంథం ఆధారంగా సేకరించడమైనది. హైదరాబాద్ విమోచన కోసం డాక్టర్ హెడ్గేవార్ సూచనల మేరకు ఎందరో స్వయంసేవకులు నిజాం సంస్థానంలోకి ప్రవేశించి నిరాయుధ పోరాటంలో భాగమై అనేక తీవ్రశిక్షలు అనుభవించి ప్రాణత్యాగాలు చేశారు.

### స్వయం సేవకుల బృందాలు..

తొలుత డాక్టర్ లక్ష్మణ వాసుదేవ్ పరాంజపే జట్టు (నాగపూర్) ఫిబ్రవరి 12, 1939న నిజాం సంస్థానంలో ప్రవేశించింది. ఈ జట్టులోని 18 మందికి 18 నెలల కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ తరువాత మధుకర్ యాదోరావ్ ఘుయి జట్టు ఫిబ్రవరి 13, 1939న నాగపూర్ నుండి బయలుదేరింది. ఈ బృందంలోని స్వయంసేవకులకు 3 సంవత్సరాల వరకు కారాగార శిక్ష పడింది. ఈ జట్టు సభ్యులలో మధుకర్ యాదోరావ్ ఘుయి, నీలకంఠ మాధోరావ్ దంతాళే, సర్దార్ జగత్ జీత సింహ, పంజాబ్ రావ్ పాటిల్, రాజారాం దినకర్ టెకాడే తదితరులు ఉన్నారు.

### సంస్థానంలోకి వస్తే చాలు.. జైలు శిక్షలే

అనంతరం వచ్చిన డాక్టర్ పవనీకర్ జట్టును మార్చి 10, 1939న నిజాం సంస్థానంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ జట్టులోని 30 మంది సభ్యులలో పలువురు స్వయంసేవకులు



ఉన్నారు. వీరిలో డాక్టర్ పవనీకర్, లక్ష్మణ శంకర బేంద్రే, దేవీదాస్ నారాయణ కులకర్ణి, రామ సీతారామ డఫళే, చింతామణ గోవింద శహాదాణి, పురుషోత్తం ప్రభాకర దారవ్హేకర్, క్రిష్ణా గోవింద తాంబే, గోవింద లక్ష్మణ చావకే, పరమానంద శేత తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా భయ్యాజీ దాణీ, ఇతరులు చేసిన పోరాటాన్ని మనం స్మరించుకోవాలి. ప్రభాకర్ బళవంత్ (భయ్యాజీ) దాణీ నేతృత్వంలో 19 మంది కార్యకర్తల జట్టు నిజాం సంస్థానంలో ప్రవేశించి సంవత్సరం పాటు కారాగార శిక్ష అనుభవించింది. అలాగే పాండురంగ ఆసారాం సావర్కర్, వామన మోరేశ్వర హెడ్గేవార్ (డాక్టర్ జీ తమ్ముడు) తదితరులు జైలు హింసలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కేళకర్, ఆంబోకర్ బృందాలలోని సభ్యులైన విశ్వనాథ్ వినాయక్ కేళకర్, నారాయణ కృష్ణాజీ (నానాజీ) ఆంబోకర్ వంటి ప్రముఖుల ఆధ్వర్యంలో జూన్ 1939లో జయప్రదంగా ప్రతిఘటన జరిగింది.

### 18 మంది వీరమరణం..

ఈ నిరాయుధ ప్రతిఘటన పోరాటంలో మొత్తం 18 మంది ప్రాణత్యాగం చేశారు. వారిలో డాక్టర్ పవనీకర్ బృందానికి చెందిన, వర్ధా జిల్లా నాచణగావ్ వాసి ఒకరు. 10వ తరగతి విద్యార్థి అయిన సంఘ స్వయంసేవకుడు పురుషోత్తం ప్రభాకర్ దారవ్హేకర్ ఆసిఫాబాద్ జైలులో సందేహాస్పద స్థితిలో మరణించారు. ఈ దుర్వార్తకు సంబంధించి జూలై 25, 1939 నాటి 'కేసరి' పత్రికలో ప్రచురణ వెలువడింది. ఈ విధంగా హైదరాబాద్ విమోచన కోసం డాక్టర్ హెడ్గేవార్ సూచనల మేరకు ఎందరో స్వయంసేవకులు నిజాం సంస్థానంలోకి ప్రవేశించి నిరాయుధ పోరాటంలో భాగమై అనేక తీవ్రశిక్షలు అనుభవించి ప్రాణత్యాగాలు చేశారు. ఆ మహనీయులను స్మరించుకుని అశ్రునివాళి సమర్పిద్దాం.

# సెప్టెంబర్ 17..విమోచనమా.. విద్రోహమా?

సెప్టెంబర్ 17.. తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు. నిజాం పాలనకు ముగింపు పలికిన రోజుగా కొందరు దీనిని విమోచన దినంగా అభివర్ణిస్తే.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ఆ తర్వాతి పరిణామాల నేపథ్యంలో మరికొందరు విద్రోహ దినంగా పేర్కొంటున్నారు. అసలు సెప్టెంబర్ 17కు దారితీసిన పరిస్థితులేంటి? ఆపరేషన్ పోలోకు ముందు, ఆ తర్వాత తెలంగాణలో ఏం జరిగింది? రైతాంగ పోరాటం సాధించిన హక్కులు, భూముల పరిస్థితి ఏమైంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితేనే సెప్టెంబర్ 17 చరిత్రపై పూర్తి అవగాహనకు రావచ్చు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలన, రజాకార్ల దౌర్జన్యాలు, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాగిన రైతాంగ తిరుగుబాటు. వెట్టి చాకిరీ నిర్మూలన, భూమిపై హక్కు, పంటపై హక్కు, సభలుసంఘాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ కోసం రైతులు పోరాడారు. 1946 నుంచి 1951 అక్టోబర్ వరకు పోరాటం కొనసాగింది.

### రజాకార్ సైన్యం ఆగడాలు..

రజాకార్ సైన్యం మాత్రం గ్రామాల మీద పడి కమ్యూనిస్టు దళాలను, అమాయక ప్రజలను కాల్చి చంపాయి. మహిళలను మానభంగం చేశారు. పసి పిల్లలను సైతం వేధించారు. బైరాన్ పల్లి, గుండ్రంపల్లి, కోటిపల్లి లాంటి ప్రాంతాలలో పదుల సంఖ్యలో ప్రజలను అత్యంత కిరాతకంగా చంపేశారు. భూమి హక్కును సాధించుకున్న బందిగిని భూస్వామ్య గుండాలు చంపేశాయి. సంఘం పెట్టుకునే హక్కు కోసం కదిలిన దొడ్డి కొమరయ్యను విసునూరు దేశముఖ్ గుండాలు కాల్చి చంపారు.. బండి యాదగిరి తిరుమలగిరి ప్రాంతంలో చెట్టుకు కట్టి కాల్చి చంపారు. తమ పంటను సాధనం చేసుకునే ప్రయత్నం చేసిన చాకలి ఐలమ్మ కుటుంబాన్ని రజాకార్ సైన్యం బలిగొన్నది. చరిత్రలో ఇలాంటి దుర్మార్గపు ఘటనలు కోకొల్లలు..

కమ్యూనిస్టు సాయుధ దళాల పోరాటంతో..

ఆంధ్ర మహాసభ ప్రజలను చైతన్యపరిచింది. కమ్యూనిస్టు సాయుధ దళాల పోరాటంతో పేద రైతులు పెద్ద ఎత్తున భూములను స్వాధీనం చేసుకున్నారు. కమ్యూనిస్టుల పోరాటం, ఆంధ్ర మహాసభ



ఉద్యమంతో ఒత్తిడికి గురైన నిజాం, చివరకు పటేల్ సైన్యానికి తలొగ్గాడు. 1947 ఆగస్టు 15 నాటికి భారత్‌లో 552 స్వదేశీ సంస్థానాలు సర్దార్ వల్లభాయ్ పటేల్, వి.పీ. మీనన్ చొరవతో మెజారిటీ సంస్థానాలు భారత్‌లో విలీనమయ్యాయి. విలీనం కాకుండా మిగిలిన అతిపెద్ద సంస్థానం హైదరాబాద్‌దే. 1948 సెప్టెంబర్ 17న పోలీసు చర్య అనంతరం నిజాం పాలనా అధికారం కోల్పోయినా, ప్రభుత్వం ఆయనను రాజప్రముఖ్‌గా గుర్తించింది. 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ భవన్‌లోనే విలాసవంతమైన జీవితం గడిపాడు. 1971 వరకు రాజభరణం లభించింది. ఆయన ఆస్తులు ఏవీ స్వాధీనం చేసుకోలేదు. రజాకారు సైన్యం మనుగడలోనే ఉండింది. తెలంగాణ ప్రజలను ఊచకోత కోసి, రక్తపుటేరులు పాటించిన ఖాసీం రజ్వితో సహా ఆ సైన్యంలో ఎవరికీ శిక్షలు పడలేదు. పైగా పాకిస్థాన్ వెళ్లి పోయేందుకు వీలు కల్పించారు. విస్నూర్ దేశముఖ్ రామచంద్రా రెడ్డి, ఎర్రపాడు దొర జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వంటి జమీందారు, జాగీర్దార్, దేశముఖ్‌ల పెత్తనం కొనసాగింది.

### నిజాం తర్వాత.. దోపిడీ మారలేదు!

పోలీస్ చర్య తర్వాత రూమీ టోపీలతో పల్లెలు వదిలి పట్నం పట్టిన దొరలు ఖద్దరు టోపీలతో గ్రామాలకు చేరుకున్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో పేదలు స్వాధీనం చేసుకున్న భూముల్లో పెద్ద భాగం తిరిగి భూస్వాముల చేతుల్లోకి వెళ్లింది. సైనిక చర్య అనంతరం వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు అరెస్టులు, అణచివేతకు గుర య్యారు. దాశరథి, వట్టికోట ఆళ్వారుస్వామి, సుద్దాల హను మంతు వంటి పలువురు జైలు పాలయ్యారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, నల్ల నరసింహులు తదితరులు నిజాం నిరంకుశ ప్రభు త్వాన్ని కూల్చేందుకు సాయుధ పోరాటం చేశారు.. నిజాం తర్వాత వచ్చిన మలబార్ పోలీసులు ఉద్యమకారులను పెట్టిన చిత్ర హింసలు చెప్పనలివి కాదు. ఐనా రహస్యాలు చెప్పని వీరుల త్యాగాలను పాలకవర్గాలు ఎత్తిపట్టాయి. నిజాం పాలన తర్వాత కూడా భూస్వాముల దోపిడి మార్పు రాలేదు. ఈ ప్రజా ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ 1998లో ఎల్. కె. అద్వానీ తొలిసారిగా తెలంగాణ విమోచన స్వర్ణోత్సవ సభ నిర్వహించి విమోచన దినంగా ప్రకటించడం హాస్యాస్పదం. పైగా ఈ పోరాటం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా ప్రచారం చెయ్యడం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే. ప్రజలపై దాడి చేసిన వారిలో హిందూ భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు ఉండగా వారికి అండగా వచ్చిన వారు మాత్రమే కాశీం రిజ్వి సైన్యం. ఇది వాస్తవ చరిత్ర.

### ప్రజాస్వామిక హక్కులను కోల్పోయిన రోజు..

భారతదేశ పీడిత ప్రజల విముక్తి ఉద్యమానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పాదులు వేసిందన్నది కాదనలేని సత్యం. కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో సాధించిన విజయాలను నాటి భారత ప్రభుత్వం అణచివేసింది. వేలాది త్యాగాలతో, తీవ్ర చిత్రహింసలు అనుభవించి, జైళ్ల పాలై కూడా విముక్తి పొందని ప్రాంతం ఇది. పోరాడి త్యాగాలతో సాధించుకున్న భూమిని, ప్రజాస్వామిక హక్కులను ప్రజలు అధికారికంగా కోల్పోయిన రోజు ఇది. అందుకే 17 సెప్టెంబర్‌ను ప్రజా విద్రోహ దినంగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు.

నేటి దిక్సూచి



## జాతీయ జెండా ఆవిష్కరణతో.. మోదీ జన్మదిన వేడుకలు



ఒబ్బెన సెప్టెంబర్ 17 : భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యానికి, తెలంగాణ విమోచన పోరాటానికి సంబంధించిన చారిత్రక ఘట్టాలను నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రెబ్బెన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పసుపులేటి మల్లేష్, సునాకర్ తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు గోలేం తిరుపతి, కోశాధికారి మండల మధు, ముంజల వెంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దికల్ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.




భీమారం, సెప్టెంబర్ 17. భీమారం మండలం, మద్దికల్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతేం సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాట యోధుల్ని స్మరించుకున్నారు. ఈ శ్రీకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్ , ఉప సర్పంచ్ తేజస్విని రాజు పాలకవర్గ సభ్యులు , దేగ సమ్మయ్య, నాయకులు రాజు, కారోబార్ చందు, ప్రధానోపాధ్యాయులు జనార్దన్ , ఉపాధ్యాయులు ,సునీత, ఆనంద్, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ , అపూర్వ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు




భీమారం సెప్టెంబర్ 17. భీమారం మండల కేంద్రంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ భీమారం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విశ్వకర్మ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పూసల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పూసల రాజేష్(రాజు) విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక యజ్ఞ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణులు మాట్లాడుతూ, హిందూ పురాణాలు మరియు సంప్రదాయాల ప్రకారం శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవానుడు దివ్య వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా కొలవబడుతున్నారని తెలిపారు. దేవతల రథాలు, ఆయుధాలు, వివిధ దివ్య నిర్మాణాలను విశ్వకర్మ భగవానుడు నిర్మించినట్లు పురాణాల్లో ప్రతీతి ఉందన్నారు. విశ్వకర్మ భగవానుడి ఐదు ముఖాల నుంచి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అనే ఐదుగురు బ్రహ్మర్షులు ఉద్భవించారని విశ్వాసం ఉందన్నారు. అలాగే శ్రీకృష్ణుడి ద్వారకా నగరం, లంకా నగరం, ఇంద్రప్రస్థ తదితర అద్భుత నిర్మాణాలను విశ్వకర్మ నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయని వివరించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కర్మాగారాలు, పరిశ్రమలు, శిల్పశాలలు, వృత్తి కేంద్రాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ నూతి రాంచందర్,మంచిర్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పుసాల రుద్ర శర్మ , జిల్లా ఈసీ మెంబెర్ నూతి మధుశర్మ , మండల కార్యవర్గ సభ్యులు నాశీపెల్లి రమేష్,పూసల శ్యామ్ సుందర్,గనముక్కల నర్సయ్య,వొళవోజు బ్రహ్మయ్య, పూసల కిరణ్య బాబు మేరాడి గొండ రామన్న, పాలిక రమేష్, తంగళ్లపెల్లి రమేష్, రంగు జయప్రకాష్, జు.. భరత్ భక్తులు, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పైకి మెరుపులు.. లోపల ఉరుపులు
## పదేళ్లకే కునారిల్లుతున్న తిర్యాణి సీహెచ్‌సీ

### రోగుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన చోటే పొంచి ఉన్న ముప్పు




తిర్యాణి, సెప్టెంబర్ 17.. ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) దుస్థితి ప్రస్తుతం రోగులు, స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. సంజీవనిలా మారి వ్యాధులను నయం చేయాల్సిన ప్రభుత్వ దవాఖానా,నేడు శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితిలో దర్శనమిస్తోంది.

### ప్రవేశ ద్వారమే ప్రమాద గని

ఆసుపత్రికి వెళ్లే ప్రధాన ముఖద్వారం వద్దే భవన నిర్మాణాలు దెబ్బతిని వేలాడుతున్నాయి. నిత్యం రోగులు, సహాయకులు, వైద్య సిబ్బంది రాకపోకలు సాగించే మార్గంలో బేస్‌మెంట్ రాళ్లు ఊడిపడుతుండటంతో అడుగు తీసి అడుగు వేయాలంటేనే భయపడాల్సిన దుస్థితి నెలకొంది. ఏ చిన్న పెళ్ల ఊడి నెత్తిన పడినా ప్రాణాలు గాల్లో కలవడం ఖాయమని బాధితులు వాపోతున్నారు.

### వాన పడితే రేకుల రక్షణే దిక్కు

చినుకు పడితే చాలు ఆసుపత్రి ప్రాంగణం చెరువును తలపిస్తోంది.పైకప్పు నుంచి వర్షపు నీరు వార్డుల్లోకి రాకుండా సిబ్బంది,రోగులు రేకులు అడ్డుపెట్టుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కార్పొరేట్ తరహా భవనంలో నీటి లీకేజీని అడ్డుకోవడానికి రేకులను ఆశ్రయించాల్సి రావడం అక్కడి నిర్వహణ లోపానికి అద్దం పడుతోంది.

### నాణ్యత లోపంపై ప్రశ్నల వర్షం

2015లో శంకుస్థాపన జరిగి నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవనం, దశాబ్దం కూడా పూర్తి కాకముందే నెర్రలు చాచడంపై స్థానికులు మండిపడుతున్నారు. అసలు నిర్మాణ సమయంలో ఇంజనీరింగ్ అధికారులు నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారా? కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి ప్రజల ప్రాణాలను బలిపీఠం ఎక్కిస్తున్నారా? అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బయటకు రంగులు వేసి భవనాన్ని సుందరంగా చూపిస్తున్న పాలకులు, లోపల కుళ్ళిపోతున్న నిర్మాణ భద్రతను పూర్తిగా విస్మరించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగి నిండు ప్రాణాలు పోయాక విచారణలు, పరిహారాలు ప్రకటించడం కంటే.. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తిర్యాణి ఆసుపత్రి భవనాన్ని సమగ్రంగా తనిఖీ చేయాలి. అత్యవసర మరమ్మతులు చేపట్టి, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు, సిబ్బందికి ప్రాణ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలన.



జైపూర్, సెప్టెంబర్ 17. జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత సామాజిక భద్రత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను గురువారం ఎంపీడీఓ శ్రీపతి బాపు రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, దరఖాస్తుదారుల వివరాల ధృవీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ స్పెషల్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, ఎంఈఓ , జైపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



భీమారం, సెప్టెంబర్ 17. భీమారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాట యోధుల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసుంధర దేవి, ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్, పాలకవర్గ సభ్యులు కలగూర రమేష్, లింగాల సంపత్, ఎఫ్ ఏ కృష్ణ, ఆకుదారి శంకర్, బోగె రవీందర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు హీన, అంగన్వాడీ టీచర్ అరిఫా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.



ధర్మారం భీమారం సెప్టెంబర్ 17. భీమారం మండలం, ధర్మారం గ్రామపంచాయతీలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాసరి మణి దీపక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం మన చరిత్రను, ప్రజల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసే ముఖ్యమైన రోజని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ, గ్రామ ప్రజల ఐక్యతతో ధర్మారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, సాగర్, ఆలం, లక్ష్మణ్ తదితరులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## 18వ వార్డు సమస్యల పైనా తక్షణమే స్పందించిన కౌన్సిలర్ పల్లె శ్రీదేవి, రాజన్న..



రామకృష్ణ పూర్, సెప్టెంబర్ 17... క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని 18వ వార్డు అశోక్ నగర్‌లో చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోని కాలనీ రోడ్డుపై కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు .అదే విధంగా 18వ వార్డులో హైమాస్ట్ లైట్ పనిచేయకపోవడంతో రాత్రివేళల్లో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, వెంటనే పురపాలక సంఘం సిబ్బందితో లైటును మరమ్మతు చేయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న మాట్లాడుతూ, 18వ వార్డులో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వార్డు ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, ఇబ్రహీం,రామిల్ల శ్రీనివాస్, సురేష్ మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు బ్లాకులను త్వరగా ప్రారంభించాలి: జీఎం శ్రీరమేష్




రెబ్బెన సెప్టెంబర్ 17 : కొత్తగా అనుమతులు పొందిన బొగ్గు బ్లాకులను త్వరగా ప్రారంభించడం ద్వారా సింగరేణి సంస్థ మనుగడ మరికొన్ని సంవత్సరాలు కొనసాగుతుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీరమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం జీఎం కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం శ్రీరమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సందేశాన్ని ఉద్యోగులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అనేక మంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లినప్పుడే వారి త్యాగాలకు సార్థకత చేకూరుతుందన్నారు. సింగరేణి ఉద్యోగులుగా తమకు అప్పగించిన విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా రాష్ట్ర, దేశ పురోగతికి దోహదపడవచ్చని పేర్కొన్నారు. సింగరేణికి కేటాయించిన కొత్త బొగ్గు బ్లాకులను త్వరితగతిన ప్రారంభించేందుకు కృషి చేయాలని, నూతన గనులు అందుబాటులోకి వస్తే సంస్థ మనుగడ మరికొంత కాలం పొడిగించడంతో పాటు ఉద్యోగులకు, సంస్థకు ప్రయోజనం చేకూరుతుందని శ్రీరమేష్ తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి, సీఎంవోఏఐ అధ్యక్షుడు, ఖైరగూడ ఓసీ పీవో ఎం. నరేందర్, ఎస్ఓటు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ వీరన్న, డీజీఎం (పర్సనల్) దేవరకొండ కిరణ్‌బాబు, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో లక్ష్యాల సాధన: పీవో నరేందర్.



రెబ్బెన సెప్టెంబర్ 17 : బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ప్రస్తుత వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పనిచేసి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని ఖైరగూడ ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్ అన్నారు. గురువారం ఖైరగూడ ఉపరితల గని వద్ద నూతన షావెల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో నరేందర్ మాట్లాడుతూ గనిలోని యంత్రాల పనితీరును అధికారులు, ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సంస్థకు చెందిన యంత్రాలు, వాహనాలను సొంత వాహనాల మాదిరిగా జాగ్రత్తగా నిర్వహించాలని, వాటి ద్వారా ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. సాంకేతిక పరికరాల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీవో కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి, ఏరియా ఇంజినీర్ వీరన్న, ప్రాజెక్ట్ ఇంజినీర్ నరేష్, మేనేజర్ శంకర్, ఏఐటీయూసీ నాయకుడు మారం శ్రీనివాస్, సంక్షేమ అధికారి రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



, మంచిర్యాల,సెప్టెంబర్ 17, 2026: సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలలో విశ్వకర్మను దైవ శిల్పిగా, నిర్మాణకర్తగా గౌరవిస్తారని తెలిపారు. అనేక దివ్య నిర్మాణాలు, ఆయుధాలు, నగరాలు, శిల్పాలను రూపొందించినవారిగా పురాణాలలో విశ్వకర్మ ప్రస్తావన ఉందని, భారతీయ శిల్పకళ, వాస్తుకళ, నిర్మాణ నైపుణ్యాల సంప్రదాయానికి ప్రతీకగా భావిస్తారని తెలిపారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కంచరి, శిల్పకళ తదితర సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన వస్తువులు, పనిముట్లు, నిర్మాణాలు, కళాఖండాలను రూపొందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులు, కళలు కాలానుగుణంగా ఎంతో అభివృద్ధి చెందాయని, నేటి తరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలిపారు. సంప్రదాయ కళలు, వృత్తులను పరిరక్షించడంతో పాటు కొత్త కళలు, నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు వంటి సాంకేతిక, వృత్తి విద్యా సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. అనంతరం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల సెప్టెంబర్ 17, 2026: జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జ్ఞాన భారతం సంబంధిత జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరచే ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మాన్యుస్క్రిప్ట్‌లను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గుర్తించి భద్రపరిచే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించాలని తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, నాగరికత సంబంధిత గ్రంథాలు, ఇన్స్క్రిప్షన్స్ , శిలా శాసనాలు సంబంధిత పత్రాలు ఎవరి దగ్గరైనా ఉన్నట్లయితే జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సంబంధిత కళాశాలల విద్యార్థులకు జ్ఞాన భారతం కార్యక్రమం సంబంధించి అవగాహన కల్పించి, జిల్లాలోని మారుమూల ప్రాంతాల సంబంధిత గ్రంథాలు ఏమైనా ఉన్నట్లయితే వారి ద్వారా సేకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పురాతన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలను కుల, మత, వర్గ భేదాలకతీతంగా సమాచారాన్ని అందించాలని, సంబంధిత పత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం జరుగుతుందని, తద్వారా జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటేందుకు జ్ఞాన భారతి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను శాస్త్రీయ పద్ధతులలో డిజిటలైజేషన్ చేసి, వాటి సమాచారాన్ని రక్షించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరిచి, కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతం జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల,సెప్టెంబర్ 17, 2026: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి డిస్పెన్సరీని మండల తహసిల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సింగరేణి సంస్థకు చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సైతం నిర్వహించకపోవడం సిగ్గుచేటు...

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



చెన్నూరు సెప్టెంబర్ 17. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా వేడుకలు నిర్వహించకపోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు చెన్నూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విమోచన దినోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విమోచన దినం పేరుతో మాయమాటలు చెప్పిన టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక పార్టీ కార్యాలయంలో విమోచన దినోత్సవం వేడుకలు నిర్వహిస్తామని ప్రకటించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందని గోల్కొండ కిల మీద నామమాత్రంగా వేడుకలు నిర్వహించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అటుకెక్కించిందని ప్రస్తుతం తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దినోత్సవం పేరుతో స్వతంత్ర దినోత్సవ వేడుకలను అతికేకించి వార్త ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వేలాదిమంది తెలంగాణ పోరాట యోధుల ఆత్మ బలిదానాన్ని తుంగలో తొక్కిందని ఆయన అన్నారు ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తక్షణం వీధి వీధినా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు అనంతరం పాత బస్టాండ్ ప్రతాపరుతి మందిర్ వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య, ఏతం శివకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్ మనికరావు శంకర్ సీనియర్ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్లు పొన్నం లక్ష్మా గౌడ్ బిజెపి జిల్లా కార్యదర్శి మంత్రిసురేఖ రామయ్య ముత్యాల శ్రావణి ఆడప శ్రీనివాస్ ప్రసాద్ గడ్డం మల్లయ్య తుమ్మ చిరంజీవి గుజర్ గణేష్ సింగ్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నడిపల్లి లక్ష్మణరావు చెన్నూరు పట్టణ ప్రముఖులు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలన.



జైపూర్,, సెప్టెంబర్ 17. జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత సామాజిక భద్రత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను గురువారం ఎంపీడీఓ శ్రీపతి బాపు రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, దరఖాస్తుదారుల వివరాల ధృవీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ స్పెషల్ ఆఫీసర్ బి. శ్రీనివాస్, ఎంఈఓ , జైపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.



భీమారం, సెప్టెంబర్ 17. భీమారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాట యోధుల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసుంధర దేవి, ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్, పాలకవర్గ సభ్యులు కలగూర రమేష్, లింగాల సంపత్, ఎఫ్ ఏ కృష్ణ, ఆకుదారి శంకర్, బోగె రవీందర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు హీన, అంగన్వాడీ టీచర్ అరిఫా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815